అందరూ ఓటు వేయాలి



ఓటు హక్కు వినియోగించుకుంటామని చూపుతున్న ట్రాన్స్‌జెండర్లు, ఎన్నికల అధికారులు

కుత్బుల్లాపూర్, మే 1 (ఆంధ్రజ్యోతి): ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి సూరారంలో స్వీప్ (సిస్టమెటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) కార్యక్రమాన్ని ఎన్నికల అధికారులు బుధవారం నిర్వహించారు. సర్కిల్ పరిధిలోని ట్రాన్స్‌జెండర్, దివ్యాంగులకు ఓటు హక్కుపై కళా బృందాల సహకారంతో అవగాహన కల్పించి వారి కుటుంబసభ్యులు, మిత్రులు, తెలిసిన వారికి ఓటు విశిష్టతను వివరించి చైతన్య పరచాలని సూచించారు. ఏఆర్వో పులి సైదులు, ఈఆర్వో నర్సింహ, ఏఈఆర్వో రహమాన్‌ఖాన్, ఐసీడీఎస్‌పీడీ కృష్ణారెడ్డి, డీఆర్‌డీఏపీడీ సాంబశివరావు, డీపీఎం లత, కమ్యూనిటీ ఆర్గనైజర్ జగదీశ్వర్‌గౌడ్, ట్రాన్స్‌జెండర్లు, దివ్యాంగులు పాల్గొన్నారు.

గుండెపోటుపై విద్యార్థులకు అవగాహన

నిజాంపేట్, మే 1(ఆంధ్రజ్యోతి): ప్రగతినగర్‌లోని సుందరయ్య భవన్‌లో జన విజ్ఞాన వేదిక లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పాలిస్టిక్ ఆస్పత్రి డాక్టర్ సూర్యతేజ ఆధ్వర్యంలో గుండెపోటు వస్తే ప్రాథమిక చికిత్సపై విద్యార్థులకు, పెద్దలకు అవగాహ న బుధవారం కల్పించారు. ఈ సందర్భంగా పిల్లలు అడిగిన పలు ప్రశ్నలకు సూర్యతేజ సమాధానం ఇచ్చారు. అనారోగ్య సమస్యలకు సంబంధించి తగు జాగ్రత్తలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో సుందరయ్య భవణ నిర్వహణ కమిటీ కన్వీనర్ చారి, ప్రముఖ సైంటిస్ట్ డాక్టర్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

హెచ్‌సీయూ హ్యుమానిటీస్ డీన్‌గా ప్రభాకర్‌రావు

రాయదుర్గం: గచ్చిబౌలిలోని హెచ్‌సియూ మానవీయ శాస్త్రాల విభాగం నూతన డీన్‌గా ఆచార్య జంధ్యాల ప్రభాకర్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మూడేళ్లుగా డీన్‌గా ఆచార్య వి.కృష్ణ నుంచి బాధ్యతలు అందుకున్నారు. ఆచార్య వి.కృష్ణ డీన్ తన మూడేళ్ల కాలంలో నూతన అధ్యాపకులు రిక్రూమెంట్‌లోను, పదోన్నతులు కల్పించడంలోను చురుకైన పాత్ర నిర్వహించారని వివిధ శాఖల అధ్యక్షులు, ఆచార్యులు ప్రసంశించారు. తనకు సహకరించిన అందరిని కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య మురళీ మనోహర్, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య సీహెచ్, అన్నపూర్ణ, అచార్య లంబా కులకర్ణి, ఆచార్య అరుళ్‌మోజి, ఆచార్య షమ్మి, పవన్‌కుమార్, ఆచార్య లక్ష్మీనారాయణ, ఆచార్య పిల్లల మర్రి రాములతో పాటు పలువురు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



దుండిగల్, మే 1(ఆంధ్రజ్యోతి): కాలేజీ నుంచి ఇంటికి వెళ్తున్న ఓ స్టూడెంట్‌ని బస్సు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బీదర్‌కు చెందిన శివానంద్(22) కుటుంబసభ్యులతో కలిసి అమీన్‌పూర్ మున్సిపాలిటీ బీరంగూడలో ఉంటున్నాడు. శివానంద్ కండ్లకోయ్య సీఎంఆర్ కళాశాలలో ఎంబీఏ రెండో సంవత్సరం చదువుతున్నాడు. రోజూ మాదిరిగానే తన బైక్‌పై కళాశాలకు వెళ్లి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుంచి వస్తుండగా మార్గ మధ్యలోని దుండిగల్ డబుల్‌బెడ్‌రూమ్ క్రాస్ వద్ద ఎంఎల్ఆర్ఐటీ కళాశాలకు చెందిన బస్సు శివానంద్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్రగాయమై అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాలిక అదృశ్యం

గాజులరామారం, మే 1(ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమయ్యారు. ఈ సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకున్నది. సూరారం సాయిబాబా నగర్ పాండుబస్తీకి చెందిన బాలిక(7) గత నెల 28న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. గతంలో కూడా బాలిక రెండు, మూడు సార్లు బయటకు వెళ్లి మరుసటి రోజు ఇంటికి వచ్చేది. బాలిక గురించి చుట్టు ప్రక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించ లేదు. దీంతో బుధవారం కుటుంబ సభ్యులు సూరారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



● ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి

గాజులరామారం డివిజన్ కైసర్‌నగర్‌కి చెందిన ఎండీ హాజి(58) సమీపంలో ఉన్న మెకానిక్ షాపునకు వెళుతున్నానని కుటుంబసభ్యులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుమారుడు ఎండీ హిమ్రాన్ చుట్టు ప్రక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో బుధవారం కుమారుడు సూరారం పోలీసులకు ఫిర్యాదుచేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విజ్ఞాన మార్పిడే లక్ష్యంగా ఉమ్మడి పరిశోధనలు

కంది, మే 1(ఆంధ్రజ్యోతి): పరిశోధన రంగాల్లో అనుకూలమైన మార్గాలను అన్వేషించడానికి ఐఐటీ హైదరాబాద్ జర్మనీకి చెందిన యూనివర్సిటీ ఆఫ్ మాగ్డేబర్గ్ ప్రతినిధుల బృందంతో చేతులు కలిపింది. ఇందులో భాగంగా జర్మనీ ప్రతినిధుల బృందం ఐఐటీ హైదరాబాద్‌ను బుధవారం సందర్శించింది. జర్మనీతో భారతదేశ సంబంధాలను తెలుసుకుని జర్మనీ ప్రతినిధులు ఐఐటీ హైదరాబాద్ అధ్యాపకులను ప్రశంసించారు. రెండు సంస్థల మధ్య విజ్ఞాన మార్పిడే లక్ష్యంగా విద్యాపరమైన ఉమ్మడి పరిశోధనలు చేపట్టనున్నారు. జాయింట్ పర్యవేక్షణ, ఉమ్మడి డిగ్రీ ప్రోగ్రామ్‌లు, జాయింట్ సూపర్ విజన్, మెకానిజమ్‌లను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా బీఎస్ మాట్లాడుతూ బయో మెడికల్ ఇంజనీరింగ్, ఏఐ, స్వయం ప్రతిపత్తి నావిగేషన్ సిస్టమ్, భవిష్యత్ టెలికాం టెక్నాలజీ, సెమీకండక్టర్ టెక్నాలజీ వంటి రంగాల్లో ఐఐటీ హైదరాబాద్ ముందంజలో ఉన్నదన్నారు.


రోడ్ షోలో మాట్లాడుతున్న బండి రమేష్

రంజిత్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి


పార్టీ నాయకులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, మే 1 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ ఫేజ్-2 కాంగ్రెస్ నాయకులతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బుధవారం సమావేశమై పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి గెలుపునకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లో తీసుకువెళ్లి ప్రచారం ముమ్మరం చేయాలని కోరారు. కార్యక్రమంలో రంజిత్‌రెడ్డి కుమారుడు గడ్డం ఆర్యన్‌రెడ్డి, నాయకులు రామకృష్ణగౌడ్, గిరిప్రసాద్, సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సీహెచ్ భాస్కర్, లింగయ్య పాల్గొన్నారు.

● ఆరు గ్యారంటీల అమలు ఖచ్చితం: రంజిత్‌రెడ్డి

శంకర్‌పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు ఖచ్చితంగా అమలు జరుగుతుందని చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శంకర్‌పల్లి మండల కేంద్రంలో నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఐదేళ్లకు ఒకసారి వచ్చే ఎన్నికల్లో విహారయాత్రకు వచ్చినట్లు వచ్చి పోతారని తర్వాత ప్రజల సమస్యలు పట్టించుకోరని ఆరోపించారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా ఐదు సంవత్సరాలు చేవెళ్ల పరిధిలోని ప్రజల సమస్యలు తెలుసుకుని నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉన్నానని చెప్పారు. ప్రజలను, ఎవరినీ గుర్తుపట్టని కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తనపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. చేవెళ్ల ఇన్‌చార్జి పామెన భీంభరత్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు సత్యనారాయణరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి ఉదయ్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.


శంకర్‌పల్లిలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

● భగత్‌సింగ్‌నగర్‌లో సీతారంజిత్‌రెడ్డి ప్రచారం

ఎల్‌బీనగర్: చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి సతీమణి, టీటీ డీ బోర్డు సభ్యురాలు సీతారంజిత్‌రెడ్డి బుధవారం సరూర్‌నగర్ డివిజన్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. సీతా రంజిత్‌రెడ్డికి మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా భగత్‌సింగ్‌నగర్‌లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ ప్రభు త్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అనితాదయాకర్‌రెడ్డి, కాంగ్రెస్ సరూర్‌నగర్ అధ్యక్షుడు శంకర్‌యాదవ్, బేర బాలకిషన్, నల్లెంకి ధన్‌రాజ్‌గౌడ్, సుదర్శన్‌ముదిరాజ్, వీరమల్ల సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

● రంజిత్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలి

హైదర్‌నగర్: ఆల్విన్‌కాలనీ ఫేజ్-2 కాంగ్రెస్ నాయకులతో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ బుధవారం సమావేశమై పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డికి గెలుపునకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లో తీసుకువెళ్లి ప్రచారం ముమ్మరం చేయాలని కోరారు. కార్యక్రమంలో రంజిత్‌రెడ్డి కుమారుడు గడ్డం ఆర్యన్‌రెడ్డి, నాయకులు రామకృష్ణగౌడ్, గిరిప్రసాద్, సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సీహెచ్ భాస్కర్, లింగయ్య, యాదవరెడ్డి పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు నమస్కరిస్తున్న సీతా రంజిత్‌రెడ్డి

● కార్మిక వర్గం రంజిత్‌రెడ్డికి అండగా నిలవాలి

రాజేంద్రనగర్: చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని ఆయన సతీమణి సీతా రంజిత్‌రెడ్డి కోరారు. మేడేను పురస్కరించుకుని కాటేదాన్ టీఎల్ఎం గార్డెన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ కార్మిక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న రాజేంద్రనగర్ సర్కిల్ పారిశుధ్య కార్మికులు, కాటేదాన్ పారిశ్రామిక వాడలో పనిచేస్తున్న కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. కార్మిక, కర్షక, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సామ ఇంద్రపాల్‌రెడ్డి, వనంపల్లి జైపాల్‌రెడ్డి, ఎన్.దనుంజయ్ మాట్లాడారు. మే 13న జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో ఆయనను గెలిపించాలన్నారు.


శంకర్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మంజులరెడ్డి

చేవెళ్లలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యం

చందానగర్, మే 1(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడి రాష్ట్రాన్ని సాధించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. బీఆర్ఎస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా బుధవారం చందానగర్ శంకర్‌నగర్, భవానిపురం కాలనీలో కార్పొరేటర్ మంజులరెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షుడు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

మియాపూర్: చేవెళ్ల గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. బుధవారం డివిజన్ పరిధిలోని బాలాజీనగర్, మియాపూర్ గ్రామంలో ఆయన పార్టీ నాయకులతో కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి మోసం చేసే కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మొద్దని, అభివృద్ధి చేసిన బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా ఉండాలన్నారు.


ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్‌రావు, ప్రిన్సిపాల్ రంజని, ఉపాధ్యాయులు

టెన్త్ ఫలితాల్లో 'బ్లూమింగ్ డేల్స్' ప్రభంజనం

మియాపూర్, మే 1 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీలోని బ్లూమింగ్ డేల్స్ స్కూల్ విద్యార్థులు మంగళవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ప్రభాకర్‌రావు బుధవారం తెలిపారు. కేపీహెచ్‌బీ కాలనీలోనే అత్యధిక 10 పాయింట్లు సాధించిన పాఠశాలగా నిలిచిందన్నారు. 9.0 పాయింట్లు ఆపై సాధించిన విద్యార్థులు 20 మంది, 8.0 పాయింట్లు ఆపై సాధించిన వారు 55 మందితో పాటు 100 శాతం ఉత్తీర్ణ సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ప్రిన్సిపాల్ రంజనీ ప్రభాకర్, ఉపాధ్యాయులతో కలిసి ఆయన అభినందించారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం

మియాపూర్, మే 1 (ఆంధ్రజ్యోతి): బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి సతీమణి సంగీతారెడ్డి మియాపూర్‌లో పార్టీ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం ప్రభాసీ ఒడియా శ్రామిక సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో మరోసారి నరేంద్రమోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గం అభివృద్ధి, సమస్యలపై బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి పూర్తి అవగాహన ఉందని, బీజేపీ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మియాపూర్‌లో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కొండా సంగీతారెడ్డి

హామీల అమలులో మోసం చేసిన కాంగ్రెస్

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

ఓల్డుబోయినపల్లి, మే 1(ఆంధ్రజ్యోతి): వంద రోజుల్లో ఇచ్చిన హామీలను నెరవేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రజలను నమ్మించి ఓట్లు దండుకుని ప్రజలను మోసం చేసిందని, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం సాయంతం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఓల్డుబోయినపల్లి డివిజన్‌లో చేపట్టిన రోడ్‌షోలో ఎమ్మెల్సీలు నవీన్‌రావు, శంభీపూర్ రాజుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు నెలల కాంగ్రెస్ పాలన ప్రజలను కంగారు పెట్టిస్తోందని విమర్శించారు. ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనకు వేసే ప్రతీ ఓటు కేసీఆర్‌కు వేస్తున్నట్లుగా ప్రజలు తనను గెలిపించాలని కోరారు. నరేందర్ గౌడ్, కర్రెజంగయ్య, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.


రోడ్‌షోలో ఎమ్మెల్యే కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీలు నవీన్‌రావు, శంభీపూర్ రాజు తదితరులు


రోడ్‌షోకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు

● ఫతేనగర్‌లో..

ఫతేనగర్: రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ డివిజన్‌లోని పలు బస్తీలలో ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటు వేయాలని కోరారు.

● కూకట్‌పల్లిలో..

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని కూకట్‌పల్లి విలేజ్, రామాలయంవీధి, రామయ్యనగర్‌లో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి లక్ష్మారెడ్డి గెలుపునకు సహకరించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

● **పేట్‌బషీరాబాద్:** రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు మద్దతుగా రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గిరినగర్‌లో కార్పొరేటర్ విజయ్‌శేఖర్‌గౌడ్ ప్రచారం నిర్వహించారు.

సేవ చేసే అవకాశం ఇవ్వండి

కూకట్‌పల్లి, మే 1 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు కల్పించాలని కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మూసాపేటలోని నిర్వహించిన రోడ్‌షోలో ఆమె మాట్లాడారు. మల్కాజిగిరి ప్రజల సహకారంతోనే రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి అయ్యారని, అదే స్ఫూర్తితో తనను కూడా గెలిపిస్తే మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో తనను గెలిపించాలని సునీతారెడ్డి కోరారు. అనంతరం కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి స్థానిక ప్రజలంతా అండగా నిలబడాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, నాయకులు సత్యం శ్రీరంగం, శేరి సతీష్‌రెడ్డి, తూము వేణు, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

● పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బుధవారం మూసాపేటలో నిర్వహించిన రోడ్ షోతో కాంగ్రెస్ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్ వినేందుకు పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చారు. స్థానిక నాయకులు రోడ్ షోకు సంబంధించిన ఏర్పాట్లు చేయడంతోపాటు జనసమీకరణ చేయడంలో సక్సెస్ అయ్యారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డికు స్వాగతం పలికే క్రమంలో అడుగడుగునా నీరాజనాలు పలికారు. డప్పు కళాకారులు ప్రదర్శించిన నృత్యం, ఏపూరి సోమన్న పాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.


జెండాను ఆవిష్కరిస్తున్న కార్మిక నాయకుడు చింతల నాగరాజు

ఘనంగా మేడే

జీడిమెట్ల, మే 1 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను కాపాడటానికి ఐఎన్‌టీయూసీ ఎల్లప్పుడూ ముందుంటుదని కార్మిక నాయకుడు చింతల నాగరాజు అన్నారు. మేడే ఉత్సవాల్లో భాగంగా జీడిమెట్ల పారిశ్రామికవాడలోని పలు పరిశ్రమల వద్ద ఐఎన్‌టీయూసీ జెండాలను ఆవిష్కరించారు. ఎంతో మంది అసువులు బాసి సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడు కోవడానికి అందరూ ముందుండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


రఘుపతిరెడ్డికి కాంగ్రెస్ కండువాకప్పి ఆహ్వానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ముఖ్యనేతలు

చందానగర్, మే 1 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ కార్పొరేటర్ అశోక్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ రఘుపతిరెడ్డితో పాటు సీనియర్ నాయకులు కరుణాకర్‌గౌడ్, రాంచందర్, రవీందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎంపీ రంజిత్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఆ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ సమక్షంలో చేరారు. చేరిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలని సీఎం సూచించినట్లు నాయకులు తెలిపారు.

రూ.16 లక్షల మద్యం పట్టుకున్న పోలీసులు

పేట్‌బషీరాబాద్: తనిఖీల్లో పేట్‌బషీరాబాద్ పోలీసులు రూ.16,05,120 విలువ చేసే మద్యాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. సీఐ కె.విజయవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. అర్జున్, దాస్ ఇద్దరు దేవరాంజయల్ మద్యం డిపో నుంచి కొనుగోలు చే సి మద్యాన్ని బిల్లులో ఉన్న వాహనంలో కాకుండా మరో వాహనంలో తరలిస్తున్నారు. పేట్‌బషీరాబాద్‌లోని హై టెన్షన్ రోడ్‌లో వాహనాలను తనిఖీలు చేస్తుండగా టీఎస్08యుడి4936 బొలెరో వాహనంలో అక్రమంగా మద్యాన్ని తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. బిల్లులు పరిశీలించగా వాహనం నెంబర్ తేడా ఉండటంతో పోలీసులు 1916 లీటర్ల మద్యం, వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

పేదలకు అండగా ఉంటా

మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్

నిజాంపేట్, మే 1(ఆంధ్రజ్యోతి): పేదల సమస్యలు పరిష్కరిస్తూ వారికి అండగా ఉంటానని మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. నిజాంపేట్ కార్పొరేషన్‌లోని మధురానగర్, బాచుపల్లి కౌసల్యకాలనీల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కాపు సంఘ నాయకుడు, బీజేపీ అధ్యక్షుడు ఆకుల సతీష్, నాయకులు చక్రధర్‌ల ఆధ్వర్యంలో ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తొమ్మిది సంవత్సరాల నరేంద్రమోదీ పాలనలో చేసిన అభివృద్ధి చూసి ఆకర్షితులు అవడంతో బీజేపీలో చేరామన్నారు. పార్టీలో చేరిన వారిలో కౌసల్య కాపు సంఘం అధ్యక్షుడు రాజేష్, శివ, వెంకట్, వినోద్, బాలాజీ, ప్రవీణ్, శ్యామ్, నరేంద్రవర్మ, ఓబుల్‌రెడ్డి, శ్రీధర్, మధురానగర్ బీఆర్ఎస్‌నాయకులు రామకృష్ణ, బాబూ చౌదరి, గాదే వెంకటేశ్వర్‌రెడ్డి, కమలాకర్, ఉమామహేష్, నాగేశ్వరరావు, వేణు, ప్రసాద్ ఉన్నారు.



ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరుతున్న నిజాంపేట్‌వాసులు

● సూరారం డివిజన్‌లో..

షాపూర్‌నగర్: మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సూరారంలో ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. డివిజన్‌లోని సంజయ్‌గాంధీనగర్, శ్రీకృష్ణనగర్, మార్కేండేయనగర్, నెహ్రూనగర్‌లోను ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, బక్కా శంకర్ రెడ్డి, సురేష్‌గౌడ్, దుర్యోధన్‌రావు, సాయి, తదితరులు పాల్గొన్నారు.

● మరో కార్యక్రమంలో..

గాజులరామారం డివిజన్‌లోని ఉషోదయకాలనీ కమ్యూనిటీహాల్లో బీజేపీ నాయకులతో కలిసి ఈటల రాజేందర్ సమావేశం నిర్వహించారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ నాయకులు ఈటల సమక్షంలో బీజేపీలో చేరారు.

● బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటా..

మచ్చబొల్లారం: బడుగు బలహీనవర్గాలకు ఎప్పుడు అండగా ఉంటాననీ మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటేల రాజేందర్ అన్నారు. మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని వీబీఆర్ గార్డెన్‌లో బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన సమావేశానికి ఈటేల హజరైమాట్లాడారు. దేశంలోనే అతిపెద్ద పార్లమెంట్‌గా పేరుగాంచిన మల్కాజిగిరిలో ఈసారి బీజేపీ జెండా ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. మల్కాజిగిరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. అనంతరం ఎస్సీ మోర్చా నాయకులు ఈటెలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా ప్రధానకార్యదర్శి క్రాంతికిరణ్, మేడ్చల్ జిల్లా ఎస్సీమోర్చా నాయకుడు మురళి, కరుణాకర్, లవ్‌కుమార్, నాగరాజు, రమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మచ్చబొల్లారం వీబీఆర్ గార్డెన్‌లో మాట్లాడుతున్న ఈటల రాజేందర్


ఎన్నికల ప్రచారంలో ఈటల రాజేందర్